**<u>ఆఫ్రికన్ డెవలప్మెంట్ బాంక్ యొక్క 52 వ వార్షిక సమావేశాల సైడ్ లైన్స్ లో సందర్శిస్తున్న ఆఫ్రికన్ నేతలతో ప్రధాన మంత్రి సమావేశాలు</u>**

మే 26, 2017

1. 23 మే 2017 న గాంధీనగర్ లో జరిగిన ఆఫ్రికన్ డెవలప్మెంట్ బాంక్ యొక్క 52 వ వార్షిక సమావేశాల సైడ్ లైన్స్ లో ప్రధాన మంత్రి ఆఫ్రికా నుండి సందర్శిస్తున్న నేతలు అనగా, రిపబ్లిక్ ఆఫ్ బెనిన్ అధ్యక్షుడు, HE Mr. పాట్రిస్ తలోన్, సెనెగల్ అధ్యక్షుడు, HE Mr. మక్కీ సల్ల్, మరియు కోటె ద' ఈవోయిరే ఉపాధ్యక్షుడు HE Mr. డేనియల్ కబ్లన్ డంకన్ తో ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు. మాజీ ఘనా అధ్యక్షుడు HE జాన్ డ్రామాని మహమ కూడా PM ను కలిశారు. అధ్యక్షుడు మక్కీ సల్ల్ ఇంతక్రితం అక్టోబర్ 2015 లో 3 వ భారత్-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ (IAFS-III) లో పాల్గొనేందుకు భారత్ సందర్శించారు. ఉపాధ్యక్షుడు డంకన్ మరియు మాజీ ఘనీయన్ అధ్యక్షుడు మహమ కూడా గత సందర్భాలలో తమ ప్రధాన మంత్రి మరియు అధ్యక్షుని హోదాలలో భారత్ సందర్శించారు. అధ్యక్షుడు తలోన్ బెనిన్ అధ్యక్షునిగా ఏప్రిల్ 2016 పదవి చేపట్టారు.
2. భారత్ ఈ అన్నీ దేశాలతో అద్భుతమైన ద్వైపాక్షిక బంధాలు కలిగివుంది. ఈ దేశాలతో పెరుగుతూ వున్న వాణిజ్యం మరియు ఆర్థిక బంధాల గురించి PM తన సమావేశాలలో నొక్కిచెప్పారు. కోటె ద' ఈవోయిరే మరియు సెనెగల్ తో ప్రస్తుతం మన ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు US$ 1 బిలియన్ ప్రతి దేశం తో వుండగా, ఘనా తో దాదాపు US$ 3.6 బిలియన్లు మరియు బెనిన్ తో US$ 700 మిలియన్లు గా వుంది.
3. అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ ఫ్రేమ్ వర్క్ అగ్రీమెంట్ (ISAFA) పై సంతకం చేసినందుకు సెనెగల్, కోటె ద' ఈవోయిరే మరియు ఘనా కు PM తమ కృతజ్ఞతలు తెలిపారు. ISAFA ను త్వరగా సంతకం చేసి ఆమోదించాల్సిందిగా బెనిన్ కు PM కోరారు. IAFS-III సమయములో ఆఫ్రికా కొరకు భారత్ USD 10 బిలియన్ల

విలువగల LoCలు ప్రకటించి అందులో USD 2 బిలియన్ల నిధులు సౌర శక్తి సంబంధిత ప్రొజెక్టులకు కేటాయించిన విషయం ఇక్కడ ప్రస్తావించాలి. ఈ దేశాలలో వున్న అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ రంగములో మరిన్ని ప్రొజెక్టులను పరిశీలించాల్సిందిగా నేతలను PM ప్రోత్సహించారు.

4. తమ దేశాలలో అభివృద్ధి కార్యక్రమాలకై లైన్స్ ఆఫ్ క్రెడిట్ (LoCs) అందించినందుకు భారత ప్రభుత్వానికి మరియు PM కు పర్యటిస్తున్న నేతలందరు తమ గాఢమైన ధన్యవాదాలు తెలిపారు. మిలిటరీ హాస్పిటల్స్ ఆధునీకరణ ప్రాజెక్టు మరియు మహాత్మా గాంధీ IT & బయో టెక్నాలజి పార్క్ లో భారత్ మద్దతుకు ఉపాధ్యక్షుడు డంకన్ PM కు ధన్యవాదాలు తెలిపారు. లైన్స్ ఆఫ్ క్రెడిట్ (LoC) ద్వారా తమ వ్యవసాయ రంగ ప్రొజెక్టులకు నిధులందించినందుకు అధ్యక్షుడు సల్ల్ మరియు మాజీ ఘనీయన్ అధ్యక్షుడు మహామా భారత్ ను మెచ్చుకున్నారు. ప్రొజెక్టుల అమలు సమయములో జరిగేందుకు మరియు సంబంధిత ప్రభుత్వాలు వాటికి ఇచ్చిన ప్రాధాన్యతకు అనుగుణంగా అమలు జరిగేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నామని నేతలకు PM హామీ ఇచ్చారు.
5. బెనిన్ అధ్యక్షునితో PM ఇద్దరు భారత నాగరికుల అరెస్టు విషయాన్ని లేవనెత్తి వారికి న్యాయమైన విచారణ కల్పించవలసిందిగా అధ్యక్షుని కోరారు.
6. నేతలు ఇంకా ప్రాంతీయ మరియు ఐక్య రాజ్య సమితి భద్రత మండలి సంస్కరణలు మరియు విస్తరణ అంశాలతో సహ అంతర్జాతీయ అంశాలను చర్చించారు. కౌంటర్-టెర్రరిజం మరియు అనేక రంగాలలో సహకార పెంపుదల అంశాలు కూడా చర్చించారు.
7. భారత్-ఆఫ్రికా బంధాల ముఖ్య లక్షణమైన స్నేహపూర్వక మరియు సోదరభావ వాతావరణములో సమావేశాలు జరిగాయి.

న్యూ ఢిల్లీ

మే 26, 2017